
బతుకమ్మను తీసుకొస్తున్న ఏఎంసీ చైర్మన్ రెడ్డవేణి మధు దంపతులు


బొమ్మకల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గుంటూరుపల్లిలో బతుకమ్మ ఎత్తుకున్న మంత్రి గంగుల కమలాకర్


బతుకమ్మతో చిన్నారి

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

కరీంనగర్‌రూరల్/కొత్తపల్లి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఉత్సవాలు శుక్రవారం రాత్రి కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్(బావుపేట), ఖాజీపూర్, కరీంనగర్ మండలం బొమ్మకల్, గుంటూరుపల్లె గ్రామాల్లో వైభవంగా జరిగాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ మహిళలంతా పాటలు పాడుతూ..ఆటలాడుతూ..దాండియా నృత్యాలతో సందడి చేశారు. ఏడు రోజులకు జరుగుతుండటంతో ఈ బతుకమ్మ వేడుకల్లో గ్రామస్తులతో పాటు బంధువులు, స్నేహితులు ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వారితో అందరి ఇళ్లల్లో పండుగ వాతావరణం నెలకొంది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు ఆయన సతీమణి రజిత మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం మళ్లీ రావమ్మా..బతుకమ్మ అంటూ నిమజ్జనం చేశారు. కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలతమహేష్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, సర్పంచులు కడారి శాంతశ్రీనివాస్, పురమల్ల శ్రీనివాస్, జెడ్పీటీసీ పురమల్ల లలిత, ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ వెంగల్‌దాస్ శ్రీనివాస్, ర్యాకం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




బతుకమ్మను పేర్చుతున్న ఎంపీపీ పిల్లి శ్రీలత


బావుపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బొమ్మకల్‌లో..

కేడీసీసీబీలో బతుకమ్మ సందడి



కరీంనగర్ అర్బన్: బ్యాంకు పనుల్లో తలమునకలయ్యే మహిళా ఉద్యోగులు శుక్రవారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. కేడీసీసీబీ ఆవరణలో బతుకమ్మలను పేర్చి ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ గళాన్ని సవరించగా లయబద్ధంగా చప్పట్లు కొడుతూ తెలంగాణ సంస్కృతిని చాటారు. కేడీసీసీబీ సీఈవో ఎన్.సత్యనారాయణరావు, డీజీయం సుమమాల, జీఎం ప్రభాకర్‌రెడ్డి, ఏజీయం శైలజ, సరస్వతి, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్, యూనియన్ నేత జి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మతో మహిళ

జిల్లా ఆసుపత్రిలో..



కరీంనగర్‌టౌన్: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు ఆడి పాడారు. ఆర్‌ఎంవో జ్యోతి, ఉద్యోగులు పాల్గొన్నారు.


బొమ్మకల్‌లో..

క్లుప్తంగా

'ఎంఐఎంపై నిందలు తగవు'


మాట్లాడుతున్న ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

విద్యానగర్(కరీంనగర్): కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులను సరిపుచ్చుకోవడానికి రాహుల్ గాంధీ ఎంఐఎం పార్టీపై నిందలు వేయడం తగవని ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఎన్నికల వేళ ముస్లింలపై సవతితల్లి ప్రేమను ఒలకబోయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ బలహీనత వల్లే బీజేపీ దేశంలో రాజ్యమేలుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రెటరీలు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఖాజా, ఆతిఫ్ ఆతిన, కార్పొరేటర్లు షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జగన్మాతా
పాహిమాం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు కూడళ్లు, ఆలయాల్లో నెలకొల్పిన మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, యాగాలు, కుంకుమార్చనలు, అలంకరణలు, అన్నదానాలు నిర్వహించారు. మహాశక్తి ఆలయంలో కాత్యాయినీ దేవి రూపంలో అమ్మవారికి పసుపు కొమ్ములతో విశేషాలంకరణ చేశారు. సాయంత్రం సరస్వతీపూజ, పల్లకి సేవ నేత్రపర్వంగా నిర్వహించారు. కట్టరాంపూర్‌లో మేయర్ సునీల్‌రావు అన్నదానం చేశారు. విద్యుత్ భవన్‌లో నవచండీ హోమం నిర్వహించారు. టీఎస్ఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్‌ఈ గంగాధర్, డీఈలు, ఇంజినీర్లు, ఉద్యోగులు, వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు. బొమ్మకల్ చౌరస్తాలో నవయుగ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు జరిగాయి. నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో అమ్మవారు సరస్వతీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. చెర్లభూత్కూర్‌లో నవకన్య పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ తిరుపతి, సింగిల్‌విండో చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

– కరీంనగర్‌కల్చరల్/సప్తగిరికాలనీ/విద్యానగర్/కొత్తపల్లి/కరీంనగర్‌రూరల్


మహాశక్తి ఆలయంలో..


దుర్గాభవానీ ఆలయంలో..


విద్యుత్‌భవన్‌లో నవచండీయాగం


చెర్లభూత్కూర్‌లో నవకన్య పూజలు


సంతోష్‌నగర్‌లో కుంకుమార్చనలు


బొమ్మకల్‌లో..


కమాన్ చౌరస్తాలో చెస్ పోటీలు


అన్నదానం చేస్తున్న మేయర్ సునీల్‌రావు

జాతీయనేత స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కే పరిమితమా?


మాట్లాడుతున్న చల్ల హరిశంకర్

కరీంనగర్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కేవలం స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లకు పరిమితం చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని మీసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రస్తుతం అమలు కాని హామీలతో ప్రజలను మరోమారు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు రాగానే ఓబీసీ, బీసీలు, దళితులు, మైనార్టీలు గుర్తుస్తారని తెలిపారు. కరీంనగర్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ తమ అభ్యర్థిని గెలిపించాలని చెప్పలేకపోయారని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మెనిఫెస్టో పేదలకు వరంలాంటిదన్నారు. దేశంలో తెలంగాణను నంబర్‌వన్ అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు ప్రతిఒక్కరూ మద్దతుగా నిలిచి కరీంనగర్‌లో గంగుల కమలాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు నేతికుంట హరీశ్, యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్‌వర్మ, సత్తినేని శ్రీనివాస్, చందు, చంద్రశేఖర్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు మాలధారణ

- ఆధ్యాత్మిక చింతనలో యువత
- సనాతన ధర్మం వైపు అడుగులు

కరీంనగర్‌కల్చరల్: ప్రస్తుత ఆధునిక యుగంలో యువత స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, టిక్‌టాక్ వీడియోలు, ఇన్‌స్ట్రాగామ్, పార్టీలు, సరదాలతో ఎల్లప్పుడూ గడిపేస్తున్నారు. కానీ రానురాను వారి ఆలోచనల్లో మార్పు వస్తోంది. వారిలో దైవచింతన రోజురోజుకు పెరుగుతోంది. సనాతన ధర్మంవైపు అడుగులు వేస్తున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎక్కువ మంది యువకులు భక్తిభావంతో భవానీ దీక్షలు చేపట్టారు. ఆధ్యాత్మికభావంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందని భవానీ దీక్ష చేపట్టిన యువత తమ మనోభావాలను సాక్షితో పంచుకున్నారు.


అమ్మవారి సన్నిధిలో దీక్షాపరులు

రెండోసారి దీక్ష



నేను రెండో సారి భావానీ దీక్ష స్వీకరించ. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి దీక్ష చేపట్టడంతో మానసికంగా ప్రశాంతంతో పాటు ఆధ్యాత్మికత భావన పెంపొందుతుంది.

– అజయ్, కరీంనగర్

భక్తి భావంతో..



గతేడు కోరిక నేరవేరడంతో ఈసారి అమ్మవారి మాల ధారణ . ధరించా. తొమ్మిది రోజులు అమ్మవారి సన్నిధిలో ఉండటంతో ఎంతో మానసిక ప్రశాంతంగా ఉంటుంది.

– సాయి, కరీంనగర్

మానసిక ప్రశాంతత కోసం..



అమ్మవారి సన్నిధిలో మనసుకు ప్రశాంతత ఉండాలని మాలధారణ చేపట్టా. దీక్ష తీసుకున్న తర్వాత నాలో భక్తితోపాటు మానసిక ప్రశాంతం, దైవంపై ఇష్టం పెరిగింది.

– పవన్, మొగ్దుంపూర్

మొదటి సారి మాలధారణ



మా స్నేహితులందరం కలసి దుర్గామాతను ప్రతిష్ఠించాం. ప్రతిరోజూ అమ్మవారికి నిష్ఠతో పూజలు చేయాలని అమ్మవారి అనుగ్రహణం పొందాలని మాలధారణ చేసుకున్నా.

– పరమేశ్, మొగ్దుంపూర్

అమ్మవారి సన్నిధిలో..



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజల పాటు అమ్మవారి సన్నిధిలో గడపడం నాకు ఇష్టం, అందుకే ప్రతిసారి భవానీ మాలధారణ స్వీకరిస్తా. దైవసన్నిధిలో ఉండటం వల్ల ఆధ్యాత్మిక భావాలు పెరుగుతాయి. – అనిల్, కరీంనగర్

మనస్సుకు ఆనందంగా..



భవానీ మాలధారణ తీసుకోవడం అమ్మవారి చింతనలో గడపడం మనస్సుకు చాలా ఆనందంగా ఉంటుంది. నియమనిష్టలతో కూడిన దీక్ష ఆరోగ్యానికి చాలా మంచిది. అమ్మవారి చల్లని చూపు మాపై ఉంటుందని నమ్మకం. – అన్వేష్, కరీంనగర్

ప్రధానోపాధ్యాయుల పాత్ర ముఖ్యం


మాట్లాడుతున్న రాజభాను చంద్రప్రకాశ్

కరీంనగర్: విద్యావ్యవస్థలో ప్రధానోపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైందని టీఎస్‌జీహెచ్‌ఎంఏ అధ్యక్షుడు రాజభాను చంద్రప్రకాశ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఫిలింభవన్‌లో రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. రాబోయే కాలంలో ప్రధానోపాధ్యాయులందరికీ సర్వీస్ రూల్స్ రూపొంచేటట్లు చేస్తూ ప్రమోషన్‌చానల్‌ను కల్పించే దిశగా సంఘం కృషి చేస్తుందని అన్నారు. విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి చెరుకు ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ప్రధానోపాధ్యాయుల కోసం చాలా శ్రమ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై కరీంనగర్ జిల్లాకు వచ్చిన 46 మంది ప్రధానోపాధ్యాయులను సన్మానంతో స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన 21 మంది సన్మానించారు. నాయకులు శ్రీనివాస్, సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకళ, శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, దీక్షితులు, అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, స్వదేశీకుమార్, జయశంకర్, ప్రభాకర్‌రావు, కృష్ణకుమార్, మధుసూదనచారి తదితరులు పాల్గొన్నారు.

గిద్దెపెరుమాండ్ల ఆలయంలో దసరా వేడుకలకు ఏర్పాట్లు

కరీంనగర్‌కల్చరల్: నగరంలోని రాంపూర్‌లో గల గిద్దెపెరుమాండ్ల ఆలయంలో సోమవారం నిర్వహించే దసరా వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో ఎండపల్లి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. 23న ఉదయం 6 గంటల నుంచి వాహన పూజలు, గణపతిపూజ, శమీపూజల, రాత్రి మహిషాసురసంహారలీల జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వివాదాస్పదంగా ర్యాంపు నిర్మాణం



కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం ఎలబోతారంలోని జిన్నింగ్ మిల్లు యజమాని బీటీ రోడ్డును ఆక్రమించి ర్యాంపు నిర్మాణం చేయడం వివాదాస్పదంగా మారింది. గతంలో జిన్నింగ్‌మిల్లు గేటు వద్ద ఉన్న వేబ్రిడ్జికి అనుకూలంగా వాహనాలు పోవడానికి వీలుగా సీసీ ర్యాంపు నిర్మిస్తున్నట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు మాసం సుధాకర్ ఆరోపించారు. సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణం నిలిపివేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఇండియన్ ఆర్మీలోకి అథ్లెటిక్స్ క్రీడాకారులు


ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న మహిపాల్

కరీంనగర్‌స్పోర్ట్స్: ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువ అథ్లెటిక్స్ క్రీడాకారులు ఎ.సాయి మనోజ్, సీహెచ్.సందీప్‌లను శుక్రవారం అథ్లెటిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవిలు అభినందించారు. మార్చి 2023 ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌లో పాసై ఖమ్మంలో జరిగిన ఫిజికల్ టెస్ట్‌లో నూటికి నూరు మార్కులు సాధించారు. మనోజ్ ఈనెల 28న బెంగుళూరు ట్రైనింగ్ సెంటర్‌లో, సందీప్ ఈనెల 25న నాసిక్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉంది. క్రీడాకారులను జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు హరికిషన్, ఎస్ నాగేశ్వరరావు, రాజగోపాలాచారి, రమేశ్, కౌశల్, చంద్రశేఖర్, బల్బిందర్ సింగ్, ఐజాస్, అహ్మద్, తదితరులు అభినందించారు.